





రుణమాఫీకి శ్రీకారం

- నేడు తొలి విడతగా రూ.లక్ష రుణాలకు వర్తింపు
- నెలరోజుల్లో రెండు లక్షల రుణాలకు విముక్తి
- రైతులతో కలిసి సంబరాలకు ఏర్పాట్లు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

రుణమాఫీ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం గురువారం శ్రీకారం చుడుతున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో జరిగే ఒక కార్యక్రమంలో రుణమాఫీ అమలును ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగానే రాష్ట్రవ్యాప్తంగా 11.5 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 6,800 కోట్ల రూపాయలు జమకానున్నాయి. కరీంనగర్ జిల్లాలో 36,913 మంది రైతుల పంట రుణాలు తొలి విడతలో మాఫీ కానున్నాయి. వీరిలో 10వేల రూపాయలు మొదలుకొని లక్ష రూపాయలలోపు రుణాలు ఉన్నవారు ఉన్నారు. సుమారు 250 నుంచి 300 కోట్ల రూపాయల మేరకు వీరు తీసుకున్న రుణాలు మాఫీ కానున్నట్లు సమాచారం.



రుణమాఫీ పథకం అమలును రాష్ట్రవ్యాప్తంగా రైతులు వీక్షించేందుకు జిల్లాలోని అన్ని రైతు వేదికల్లో స్ర్కీన్‌లను ఏర్పాటు చేశారు. గురు వారం మధ్యాహ్నం 3 గంటలకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ పథకాన్ని లాంచనంగా ప్రారంభించి లబ్ధిదా రులతో ప్ర ముఖా ముఖి మాట్లాడుతారు. ఈ కార్య క్రమాన్ని దృశ్యశ్రవణ మాధ్యమం ద్వారా రైతు వేదికల్లో రైతులు చూసేందుకు ఏర్పాట్లు చేశారు. రైతులు, బ్యాంకు ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు ఈ సంబరాల్లో పాలుపంచుకుంటారు.

● జిల్లాలో 36,913 మంది రైతులకు లబ్ధి

జిల్లాలో కరీంనగర్ రూరల్ మండలంలో 1,896 మంది రైతులకు, కొత్తపల్లి మండలంలో 640 మంది రైతులకు, చొప్పదండి మండలంలో 2,948 మంది, గంగాధర మండలంలో 2,587 మంది, రామడుగు మండలంలో 2,959, ఇల్లందకుంట మండలంలో 1,864, హుజూరాబాద్ మండలంలో 2,573 మంది, జమ్మికుంట మండలంలో 2,145 మంది, సైదాపూర్ మండలంలో 2,835, వీణవంక మండలంలో 3,085 మంది, చిగురుమామిడి మండలంలో 2,557 మంది, గన్నేరువరం మండలంలో 1,164 మంది, మానకొండూర్ మండలంలో 4,865, శంకరపట్నం మండలంలో 2,735, తిమ్మాపూర్ మండలంలో 2,060 మంది రైతుల రుణాలు గురువారం మాఫీ కానున్నాయి. లక్ష రూపాయల వరకు రుణాలు ఉన్నవారిలో కొందరిని మాత్రమే తొలిరోజు రుణమాఫీ కోసం ఎంపిక చేశారని ఈ పరిమితి మేరకు రుణాలు ఉన్నవారు ఇంకా ఎక్కువ మందే ఉన్నారని అధికారులు చెబుతున్నారు. వెంట వెంటనే రైతులందరికీ రుణమాఫీ పథకాన్ని వర్తింపజేస్తారని, నెల రోజుల్లోగా రెండు లక్షల రూపాయల వరకు ఉన్న అన్ని స్వల్పకాలిక పంట రుణాలు మాఫీ అవుతాయని అధికారులు చెబుతున్నారు.

అంబరాన్ని అంటేలా సంబరాలు నిర్వహించండి

- డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి



రైతు రుణమాఫీ సందర్భంగా సంబరాలు నిర్వహించాలని రైతు వేదికల వద్ద రైతులతో కలిసి సంతోషాలను పంచుకోవాలని తమ శ్రేణులకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఇచ్చిన రైతుల పంట రుణాల మాఫీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభిస్తున్నందున అంబరాన్ని అంటేలా సంబరాలు నిర్వహించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో రైతు వేదికల వద్ద, రచ్చబండ వద్ద కాంగ్రెస్ శ్రేణులు రైతులతో కలిసి సంబరాలు నిర్వహించి, వారికి స్వీట్లను పంపిణీ చేస్తూ ఆనందాన్ని పంచుకోవాలని సూచించారు. మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సోషల్ మీడియాలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.

రేపు ‘రైతు భరోసా’ అభిప్రాయ సేకరణ వర్క్‌షాపు

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాక
- హాజరుకానున్న మంత్రులు దుద్దిళ్ల, తుమ్మల, పొంగులేటి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం

కరీంనగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రైతు భరోసా పథకం అమలుపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ కోసం శుక్రవారం కరీంనగర్‌లో వర్క్‌షాపు నిర్వ హించి రైతులతో అభిప్రాయాలు, సూచనలను సేకరించ నున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు.కరీంనగర్ బైపాస్ రోడ్‌లోని వీ కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన రైతుభరోసా అభిప్రాయ సేకరణ వర్క్‌షాపు ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమానికి రైతు భరోసా కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరవుతారని తెలిపారు. అలాగే సబ్ కమిటీ సభ్యులు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగే శ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రి పొ న్నం ప్రభాకర్, జిల్లా లోని రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని అన్నారు. ఈ కార్య క్రమంలో రైతులతో ముఖాముఖి చర్చ ద్వారా అభి ప్రాయసేకరణ చేసి, రైతు భరోసా పథకం లబ్ధికి అర్హులైన రైతులు పొందే విధంగా సూచనలు, సలహాలు తీసుకొని ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు.

వైభవంగా తొలి ఏకాదశి



విశేషాలంకరణలో స్వామివారు

● ఆలయాల్లో పూజలు

కరీంనగర్ కల్చరల్, జూలై 17: ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి పర్వదినాన్ని బుధవారం వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. చాతుర్మాస్య దీక్షలు ప్రారంభంతో గృహస్తులు, స్వామీజీలు దీక్షాస్వీకారం చేశారు. తొలకరి ప్రారంభంతో వర్షాలు కురిసి పంటలకు అనుకూ లంగా వాతావరణం మార్పు చెందింది. ఆలయాల్లో అభిషేకాలు, పూజలు, హవనాలు, అలంకారాలు నిర్వహించారు. నదీ స్నానాలు, పుణ్యక్షేత్ర సందర్శనలు, దాన ధర్మాలు, ఉపవాసాలు, జాగరణలు ఆచరిస్తూ ఆధ్యాత్మికతో గడిపారు. ఇంట్లో పిండి వంటలతో విందులు చేసుకున్నారు. రైతులు ప్రకృతివైపరీత్యాలు రావద్దని, పంటలకు తెగుళ్లు సోకవద్దని ప్రార్థించారు.



మార్కెట్‌రోడ్ వేంకటేశ్వరాలయం లో ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న భక్తులు

భక్తి శ్రద్ధలతో మొహర్రం

కరీంనగర్ కల్చరల్, జూలై 17: మొహర్రం పండుగ బుధవారం భక్తి శ్రద్ధల మధ్య జరిగింది. అలంకరించిన పీరీలు, ఇమాం హసన్, ఇమాం హుస్సేన్‌ల త్యాగనిరతిని కీర్తిస్తూ పాటలు, ప్రత్యేక ప్రార్థనలు మతసామరస్యాన్ని చాటుతూ పీరీలను పూజించిన హిందూ ముస్లింలతో పాతబజార్ జామా మసీదు ప్రాంగణం కిటకిటలాడింది. పీరీలను పుర వీధుల గుండా ఊరేగించి పూజలు జరిపి జామా మసీదు పక్కన నిలుపగా ముస్లింలు, హిందువులు పిల్లా పాపలతో హాజరై బత్తీసలు, కుడుకలు, మరమరాల దండలు, బెల్లం, పూల మాలలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాంబ్రాణి పొగ వేసుకొని విభూతి, దట్టీలు ధరించారు. షర్బత్ పంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తావీద్‌లను రక్షగా కట్టుకున్నారు. మసీదులను, దర్గాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. రాత్రి పొద్దుపోయే వరకు పీరీల దర్శనం కొనసాగింది. కార్యక్రమంలో ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్‌హుస్సేన్, సిటీ జాయిం ట్ సెక్రెటరీ సయ్యద్ ఖమరుద్దీన్, నగర కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమీ, మౌలానా ఖయ్యూం జియాయి, యూసుఫ్‌బాబా, ఆయూబ్‌ఖాన్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.



పీరీలను అలంకరించిన దృశ్యం



పీరీల వద్ద భక్తుల సందడి

రైస్‌మిల్లుల్లో అధికారుల తనిఖీలు



మిల్లులో తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

హుజూరాబాద్‌రూరల్, జూలై 17: మండలంలోని రంగాపూర్ గ్రామంలోని ఎస్ఆర్ ట్రేడర్ రైస్‌మిల్లులో బుధవారం టాస్క్‌ఫోర్స్, సివిల్ సప్లయ్, రెవెన్యూ శాఖాధికారులు తనిఖీలు నిర్వహించారు. మిల్లుల్లో అధికారులు తనిఖీలు చేయగా ప్రభుత్వం నుంచి సేకరించిన సీఎంఆర్ ధాన్యానికి, ప్రస్తుతం నిల్వ ఉన్న ధాన్యానికి మధ్య 14,805 క్వింటాళ్ల వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు అధికారులు కేసు నమోదుకు సిద్ధం కాగా మిల్లు యాజమాని బొబ్బల రాజిరెడ్డి ధాన్యం లేదా డబ్బును చెల్లించనున్నట్లు అధికారులకు లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చారు. ఈ తని ఖీల్లో టాస్క్‌ఫోర్స్ మెంబర్ క్రిష్ణ, పెద్దపల్లి సివిల్ సప్లయ్ డీఎం శ్రీకాంత్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి, డీటీసీఎస్ వసంత రావు, ఎఫ్ఐ వినోద్‌లు ఉన్నారు.

నిబంధనలు బేఖాతర్

- ఇష్టారీతిన ప్రైవేటు ఆస్పత్రుల నిర్వహణ
- అధికారుల నామమాత్రపు తనిఖీలు
- ఇబ్బందులు పడుతున్న రోగులు


సుభాష్‌నగర్, జూలై 17: వైద్యం వ్యాపారంగా మారింది.. కొందరు ప్రైవేటు ఆస్పత్రుల వారు కనీస నిబంధనలు పాటించ కుండా చికిత్స అందిస్తున్నారు. దీంతో రోగులకు సరైన వైద్యం అందడం లేదు. ఇరుకు గదులు, తగినంత గాలి వెలుతురు లేని ప్రదేశంలో చికిత్స అందిస్తుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ పద్ధతులు కూడా పాటించడం లేదు. మరోవైపు అధికారులు నామమాత్రపు తనిఖీలు నిర్వహిస్తుండటంతో ప్రైవేటు ఆసుపత్రుల యాజమా న్యాలు సరైన సౌకర్యాలు కల్పించడం లేదనే విమర్శలు ఉన్నాయి. అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నా ఏమీ మాట్లాడలేని స్థితిలో రోగులు ఉంటున్నారు. చికిత్స కోసం ఆస్పత్రికి వస్తున్న వారికి కొందరు వైద్యులు అవసరం లేకున్నా పరీక్షలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ధనార్జనే ధ్యేయంగా వైద్యం అందిస్తుండటంతో రోగులు ఆర్థికంగా నష్టపోతున్నారు. కొన్ని ఆసు పత్రుల్లో నిపుణులైన వైద్యులతో చికిత్స అందిస్తామని చెప్పడమే కానీ ఆ స్థాయిలో చికిత్స అందడం లేదని రోగుల బంధువులు ఆందోళన చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అయినా ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు వైద్యశాఖ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

● కనీస వసతులు కరువు

జిల్లాలోని చాలా ప్రైవేటు ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని రోగులు వాపోతున్నారు. చీకటి గదులు, అపరిశుభ్రంగా ఉన్న గదుల్లో రోగులను ఉంచుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ధనార్జనే ధ్యేయంగా నిబంధనలు పట్టించుకోకుండా, వసతులు కల్పించ కుండా సేవల పేరిట దోపిడీకి పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. నిపుణులైన వైద్యులు అందుబాటులో లేకపోయినప్పటికీ చికిత్స అందిస్తుండటంతో పలువురు మృత్యువాత పడిన ఘటనలు ఉన్నాయి. ఆసుపత్రిలో రోగులతో పాటు వచ్చే బంధువులకు సౌకర్యాలు కల్పించాలి. కానీ సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

● తనిఖీలు చేసినా చర్యలు లేవు

జిల్లాలో 516 ప్రైవేట్ ఆసుపత్రులున్నాయి. నర్సింగ్ హోంలు, 212 క్లినిక్ సెంటర్లు, ఐవీఎఫ్, డయాగ్నస్టిక్ సెంటర్లు, హోమియో, ఆయుర్వేద, ఫిజియో థెరపీ, రిహాబిటేషన్ సెంటర్లు, ల్యాబ్స్ కలిపి 176 ఉన్నాయి. 120 పడకలకు పైగా ఉన్న హాస్పిటల్స్ 120కి పైగా ఉన్నాయి. కొన్ని ఆసు పత్రులకు పూర్తిస్థాయి అనుమతులు లేకున్నా చికిత్స చేస్తున్నట్లు తెలు స్తోంది. నిబంధ నలు పాటించని ఆసుపత్రులపై చర్యలు తీసుకోకుండా నోటీసుల పేరుతో అధికారులు కాలయాపన చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో నిపుణులైన వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలి. ఆసుపత్రిలో వైద్య పరికరాలు, అర్హత గల సిబ్బంది ఉండాలి. కానీ ఇవేవీ లేకున్నా కొందరు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్వహిస్తు న్నారు. ధరల పట్టిక, ఫైర్ సేఫ్టీ లేవని గుర్తించినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నోటీసులకే పరిమి తమ వుతున్నారు. గతంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఇష్టారీతిగ సిజేరియన్లు చేస్తు న్నారని ఫిర్యాదులు అందడంతో వైద్యశాఖ అధికారులు ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. దీంతో ఆ ఆసుపత్రిలో యధావిధిగా సిజేరియన్లు చేస్తు న్నారనే విమర్శలు ఉన్నాయి. క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులు ఏ వైద్య పరీక్షకు ఎంత ధర, చికిత్సకు ఎంత ధర అనే బోర్డులు ప్రదర్శి ంచాలి. అలా ప్రదర్శించని ఆసుపత్రులకు నోటీసులు ఇచ్చి లైసెన్సు రద్దుచేయాల్సి ఉంటుంది. చాలా ఆసుపత్రుల్లో ధరల పట్టిక లేకున్నా అధికారులు పట్టించు కోవడం లేదు.



సింగరేణి రిటైర్డ్ కార్మికుడి ఆత్మహత్య

పెద్దపల్లి రూరల్, జూలై 17: మండలంలోని రాగినేడుకు చెందిన నక్క కొమురయ్య (85) అనే సింగరేణి రిటైర్డ్ కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నినెలల క్రితం కొమురయ్య భార్య రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఒంటరి తనాన్ని భరించలేక మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి కూతురు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

వేములవాడ టౌన్, జూలై 17: కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన వేములవాడ మండలం అగ్రహారం గ్రామ శివారులో బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అగ్రహారం నుంచి నంది కమాన్ వైపు ద్విచక్ర వాహనంపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన ధనుంజయ్, పఠాన్ అనే ఇద్దరు వ్యక్తులు వెళుతుండగా కారు ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. దీంతో ద్విచక్రవాహనంపై వెళుతున్న ధనుంజయ్, పఠాన్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించగా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

ధర్మారం, జూలై 17: మండలంలోని దొంగతుర్తి గ్రామానికి చెందిన కారపూరి రాజ్‌కుమార్ (20) అనే యువకుడు బుధవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు రాజ్‌కుమార్ మద్యానికి, సిగరెట్లుకు బానిసయ్యాడు. గమనించిన తండ్రి మొగిలి సిగరెట్లు, మద్యం తాగడం మానెయ్యమని మందలించాడు. దీనితో జీవితంపై విరక్తి చెంది ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి మొగిలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

గొర్లు, నాటు కోళ్లు అపహరణ

కోనరావుపేట, జూలై 17: మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన గొర్లు, రామన్నపేట గ్రామానికి చెందిన మరో రైతు నాటుకోళ్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పుల భూమయ్య అనే రైతుకు చెందిన లక్ష రూపాయల విలువల గొర్లు, రామన్నపేట గ్రామానికి చెందిన భూమయ్యకు సంబంధించిన 25 నాటు కోళ్లను తమ పొలం వద్ద ఉంచారు. మంగళవారం రాత్రి ఆటోలో వచ్చి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు తెలిపారు. కోనరావుపేట ఎస్సై ఆంజనేయులుకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకున్నట్లు తెలిపారు.

ఓసీపీ-2లో ఇద్దరు కార్మికుల సజీవ సమాధి

- మరో ఇద్దరు కార్మికులకు గాయాలు

రామగిరి, జూలై 17: సింగరేణి ఆర్జీ-3 డివిజన్ పరిధి ఓసీపీ-2లో ఇద్దరు కార్మికులు సజీవ సమాధి అయ్యారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లో ఈ ఘటన చోటు చేసుకుంది. బుధవారం సెకండ్ షిఫ్టులో క్వారీలోని హైవాల్ వద్ద పైప్‌లైన్ లీకేజీ మరమ్మతు పనులు చేస్తుండగా ఒకేసారి మట్టి కూలింది. ఈ ఘటనలో సింగరేణి టెక్నీషియన్(ఫిట్టర్) ఉప్పుల వెంకటేశ్వర్లు(58), జనరల్ మజ్దూర్ కార్మికుడు గాదం సాగర్(55) మట్టిలో కూరుకుపోయి సజీవ సమాధి అయ్యారు. మరో ఇద్దరు జనరల్ మజ్దూర్ కార్మికులు శ్రీనివాస్‌రాజ్, మాదాం సమ్మయ్యలకు తీవ్రగాయాలయ్యాయి. క్వారీలోని సౌత్ కోల్ ఏరియాలో సైడ్‌వాల్ లోపల పైప్ లీకేజీ మరమ్మతులు చేస్తుండగా అకస్మాత్తుగా వెంకటేశ్వర్లు, విద్యాసాగర్‌లపై హైవాల్‌లో బురద మట్టి(ఓబీ) వర్షానికి నాని పెద్దమొత్తంలో కూలింది. దీంతో వారు సజీవ సమాధి అయ్యారు. అక్కడే పనిచేస్తున్న శ్రీని వాస్ రాజ్, మాదాం సమ్మయ్యలపై కూలిన మట్టిలో వచ్చిన బండరాళ్లు తగల డంతో తీవ్రంగా గాయపడ్డారు. క్వారీలోని మిగతా కార్మికు లు ఘట నా స్థలానికి చేరుకొని కూలిన మట్టిని షావల్ సహాయంతో తొలగించే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయిం ది. గాయపడిన కార్మికులను తొలుత స్థానిక సెంటినరీకాలనీలోని డిస్పెన్సరీలో ప్రథమ చికిత్స అందించి తర్వా త గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో ఉప్పుల వెంకటేశ్వర్లు హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామానికి చెందిన వ్యక్తి కాగా గాదం విద్యాసా గర్ గోదావరిఖనికి చెందిన వ్యక్తి. మృతదేహాలను గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రి మార్చ్యూరీకి తరలించారు.

● ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2లో కక్ష సాధింపు లు ఎక్కువగా జరుగుతు న్నాయని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వెంకటేశ్వర్లును కక్ష సాధింపు ధోరణిలో భాగంగానే షిఫ్ట్ మార్పు చేప ట్టారనే ఆరోపణలు వ్యక్తం అవుతు న్నాయి. పంప్ సెక్షన్‌కు మార్పు చేయ డం మూలంగానే ఈ ఘటనకు ఆస్కారం ఏర్పడిందని కార్మికనేతల నుం చి బలంగా వినిపిస్తోంది. షిఫ్ట మార్పుతోనే ఇటీవల ఆంజనేయులు గుండెపోటుతో మృతి చెందినట్లు సింగరేణిపై ఆరోపణలు ఉన్నాయి. వరు స ప్రమాదాలకు సింగరేణి బాధ్యత వహించాలని యూనియన్ నాయకు లు డిమాండ్ చేస్తున్నారు.

● బాధిత కుటుంబాలకు పరామర్శ..

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-2లో బుధవారం హైవాల్ కూలిన ప్రమాదంలో సజీవ సమాధి అయిన ఉప్పుల వెంకటేశ్వర్లు, గాదం విద్యాసాగర్ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించి ధైర్యం చెప్పారు. గాయపడిన శ్రీనివాస్‌రాజ్, మాదం సమ్మయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో యూనియన్ నాయకులు గౌతం శంకరయ్య, ఎంఆర్‌సీ రెడ్డి, యాదగిరి సత్తయ్య, ఆరకాల ప్రసాద్, కోట రవీందర్‌రెడ్డి, కుమార్, కార్మికులు ఉన్నారు.





గాయపడిన ఎర్ర శ్రీనివాసురాజ్, మాదాం సమ్మయ్య, బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



ఉప్పుల వెంకటేశ్వర్లు(ఫైల్), జి విద్యాసాగర్(ఫైల్)

24 గంటల వ్యవధిలో భార్యాభర్తల మృతి

- మానకొండూర్ మండలం బంజెరుపల్లిలో విషాదం



తోట మల్లయ్య, రాజలచ్చమ్మ(ఫైల్)

మానకొండూర్, జూలై 17: కష్టసుఖాల్లో భార్యాభర్తలు కలిసిమెలిసి బతికారు.. ఒకరి ని విడిచి ఒకరు ఉండలేక 24 గంటల వ్యవధిలో ఇద్దరూ మృతి చెందారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండ లంలోని కొండపల్కల శివారు గ్రామమైన బంజెరుపల్లిలో భ ర్త మృతిని తట్టుకోలేక భార్య హఠాన్మరణం చెందింది. కొండపల్కల శివారు గ్రామం బంజెరుపల్లికి చెందిన తోట మల్లయ్య (75) అనే వృద్ధుడు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. కాగా బుధవారం మల్లయ్య అంతక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా భార్య తోట రాజలచ్చమ్మ (70) భర్త మృతిని తట్టుకోలేక హఠాన్మరణం చెందింది. బుధవారం సాయంత్రం భార్యాభర్తల అంత్యక్రియలు పూర్తిచేశారు. ఇద్దరి మృతితో పండుగపూట గ్రామంలో విషాదం నెలకొంది.

పిచ్చికుక్కల దాడిలో 20మందికి గాయాలు

హుజూరాబాద్, జూలై 17: హుజూరాబాద్ పట్టణంలోని పలు వీధుల్లో బుధవారం పిచ్చి కుక్కల దాడిలో పలువురికి గాయాలయ్యాయి. పట్టణంలోని విద్యానగర్, గాంధీనగర్, ప్రతాపవాడ, మామిండ్లవాడ, కిందివాడ తదితర కాలనీల్లో వీధి కుక్కలు ఎక్కువయ్యాయి. రోడ్డుపై వెళ్తున్న బాటసారులను గాయాల పాలు చేస్తున్నాయి. పట్టణంలో 20మందికి కుక్కల దాడిలో గాయాలు కాగా వరంగల్ ఎంజీఎంకు తరలించినట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద లేకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ట్రాక్టర్ ఢీకొని వృద్ధుడి మృతి

వీణవంక, జూలై 17: మండలంలోని కోర్కల్ గ్రామానికి చెందిన మడిపల్లి మొగులయ్య (68) అనే వృద్ధుడిని ట్రాక్టర్ ఢీకొనగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పోలీసులు వివరాల ప్రకారం.. మొగులయ్య మంగళవారం రాత్రి సొంత పనిమీద శ్రీరాములపేట గ్రామానికి వెళ్ళి తిరిగి వస్తున్నాడు. మార్గం మధ్యలో నర్సింహులపల్లి గ్రామానికి చెందిన వంతడుపుల సమ్మయ్య తన ట్రాక్టర్‌తో వెనుక నుంచి బలంగా ఢీకొట్టడంతో మొగులయ్యకు తీవ్రగాయాలయ్యాయి. 108 వాహనంలో హుజురాబాద్ ప్రభుత్వ అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి కూమారుడు మడిపల్లి నరేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తోట తిరుపతి తెలిపారు.

ప్రమాదవశాత్తు యువకుడి మృతి

మల్యాల, జూలై 17: బహిర్భూమికి వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు వరి పొలంలో జారి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముత్యంపేటకు చెందిన మల్యాల గంగాధర్(40)అనే వ్యక్తి బుధవారం తోటి మిత్రులతో కలిసి కొండగట్టు సమీపంలోని మారుతీ టౌన్ షిప్ వద్ద విందు చేసుకున్నారు. అనంతరం కాసేపటికి బహిర్భూమికి వెళ్లి అక్కడి నుంచి వరి పొలం వద్దకు వెళ్లగా అక్కడ ప్రమాదవశత్తూ కాలు జారి పొలంలో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్‌కుమార్ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య



శ్రావణి(ఫైల్)

భీమారం, జూలై 17: భీమారం మండలంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన తిపిరి శ్రావణి(27) అనే వివాహిత బుధవారం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. బార్యాభర్తల మధ్య మనస్పర్థలతో శ్రావణి బుధవారం ఇంట్లో పురుగుల మందు తాగింది. గమనించిన భర్త నరేష్ స్థానికుల సహాయంతో హుటాహుటిన జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లాడు. పరిస్థితి విషమించడంతో మెరుగై న వైద్యం కోసం కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు శ్రావన్స్(4), రుద్రాన్ష్(1) ఉన్నారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అప్పటివరకు అందరితో కలివిడిగా ఉన్న శ్రావణి క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం తన ఇద్దరు పిల్లలతో పాటు కుటుంబీకులకు కడుపుకోతను మిగిల్చింది.

గంజాయి నిందితుడి అరెస్ట్

వేములవాడ టౌన్, జూలై 17: ఆరు నెలలుగా తప్పించుకు తిరుగుతున్న గంజాయి నిందుతుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ బుధవారం వెల్లడించారు. వేములవాడ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జనవరి 31వ తేదీన గంజాయితో పట్టుబడ్డ సాయికుమార్, ప్రేమ్‌కుమార్, రాజ్‌కుమార్, రమేష్‌లను విచారించారు. దీంతో సదరు నలుగురు వ్యక్తులు మరో నలుగురు అమీర్, వెంకటేష్, అభి, రవిల నుంచి గంజాయి కొనుగోలు చేసినట్లు తెలిపారు. దీంతో అమీర్, వెంకటేష్, అభి, రవిలను విచారించగా చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తోట అఖిల్ గంజాయిని సరఫరా చేస్తున్నట్లు విచారణలో పోలీసులకు తెలిపారు. ఈ మేరకు అందరిపై కేసు నమోదు చేశామని అప్పటి నుంచి పరారీలో వున్న తోట అఖిల్‌ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

ఎస్సారెస్పీలోకి కొనసాగుతున్న వరద

జగిత్యాల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో పెరుగుతోంది. బుధవారం వరద నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో పాటు, బాబ్లీ గేట్లు ఎత్తివేయడంతో ఎస్సారెస్పీలోకి 4,468 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 90.323 సామర్థ్యానికి ప్రస్తుతం 13.833 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 22.866 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 436 క్యూసెక్కుల నీటిని వదిలారు. జూన్ 1వ తేది నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 8.212 టీఎంసీల వరద నీరు వచ్చి చేరగా, 1.898 టీఎంసీల నీటిని వివిధ అవసరాల నిమిత్తం వ్యయం చేశారు.

పోలీస్ స్టేషన్ ఆవరణలో యువకుడి ఆత్మహత్యాయత్నం



చందుర్తి జూలై 17: గంజాయి కేసు విషయంలో పోలీసులు తనను అన్యాయంగా తీసుకొచ్చారని రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీస్ స్టేషన్ ఆవరణలో యువకుడు బుధవారం ఆత్మహత్యకు యత్నించాడు. ఈ ఏడాది జనవరిలో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో తొమ్మిది మందిపై నమోదైన గంజాయి కేసులో చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తోట అఖిల్ నిందితుడిగా ఉన్నాడు. అప్పటి నుంచి అఖిల్ పరారీలో ఉండగా పోలీసులు గాలిస్తున్నారు. అఖిల్ గ్రామంలో ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వేములవాడ రూరల్ పోలీసులకు అప్పగించారు. వారు వేములవాడకు తరలించేందుకు సిద్ధమవ్వగా తన వద్ద ఉన్న బ్లేడ్‌తో అఖిల్ ఎడమ చేతిపై, కుడి కాలుపై కోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది అడ్డుకున్నారు. చికిత్స నిమిత్తం చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అక్కడి నుంచి అంబులెన్స్‌లో వేములవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం అఖిల్ మాట్లాడుతూ పోలీసులు తనను అన్యాయంగా పట్టుకొచ్చారని, అందుకనే చేయి, కాలుపై బ్లేడుతో కోసుకున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆత్మహత్యకు యత్నించిన తోట అఖిల్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ శ్రీకాంత్ తెలిపారు.

మస్కట్‌లో యువకుడి ఆత్మహత్య

- మృతదేహాన్ని స్వగ్రామం తెప్పించాలని వేడుకోలు



విజయ్ (ఫైల్)

వేములవాడ టౌన్, జూలై 17: వేములవాడ రూరల్ మండలం అచ్చనపల్లి గ్రామానికి చెందిన యువకుడు మస్కట్ (ఓమన్)లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్థులు బుధవారం తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన మాదాసు విజయ్(33) అనే యువకుడు నాలుగు సంవత్సరాలుగా మస్కట్ దేశానికి ఉపాధి నిమిత్తం వెలుతూ వస్తున్నాడు. ఆరు నెలల క్రితం స్వగ్రామానికి వచ్చి తిరిగి వెళ్లిన విజయ్ ఈ నెల 13వ తేదీన తను ఉంటున్న రూమ్‌లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పుల బాధతోనే మృతి చెందినట్లు పలువురు చెప్పగా మస్కట్‌లో ఓ ఆంధ్రా అ మ్మాయితో పరిచయం అయిందని, ఆమెతో కొంతకాలంగా సహజీవనం చేస్తున్నాడని వారి ఇద్దరి మధ్య మాట మాట పెరిగి ఆత్మహత్య చేసుకునేందుకు దారి తీసిందని గ్రామస్థులు చెబుతున్నారు. చేతికి అందిన కొడుకు ఏడారి దేశంలో మృతి చెందడంతో మృతుడి కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజయ్ తల్లిదండ్రులు దేవయ్య, మంజుల వేడుకుంటున్నారు.

ఒకే గదిలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలు



ముత్యంపేటలో ఒకే గదిలో కూర్చున్న మూడు అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలు, టీచర్లు

మల్లాపూర్, జూలై 17: మాతా శిశు సంరక్షణలో భాగంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం నుంచి ఆరు నెలల నుంచి ఆరేళ్లలోపు వయసున్న పిల్లలకు ఆట పాటలతో కూడిన విద్య నేర్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. కానీ పలు కేంద్రాల్లో సమస్యలు తిష్ట వేశాయి. కనీసం సౌకర్యాలు లేని అద్దె భవనాల్లో కేంద్రాలు నిర్వహింస్తున్నారు. దీంతో చిన్నారులు, గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఒకే గదిలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలను టీచర్లు నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిచండానికి స్వంత భవనాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. స్వంత భవనాలు లేని కేంద్రాలకు ప్రతి నెలా రూ. వెయ్యి చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. కనీస సౌకర్యాల్లేని ఒక అద్దె గదిలో కొనసాగుతున్న దానిలో మూడు కేంద్రాల్లోని చిన్నారులు, గర్భిణులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి అద్దె గదిలోనే సామగ్రిని భద్రపర్చడం, ఒక పూట భోజనం వండి పెట్టడం, చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందించడం వంటి పనులన్నీ ఒకే చోటే నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. ఇరుకు గదిలో చిన్నారులకు ఊపిరి ఆడని పరిస్థితి చేస్తుంది. మూత్రశాలలు, నీటి సరఫరా తదితర సౌకర్యాలు లేని ఇరుకైన అద్దె గదిలో నిర్వహిస్తున్న కేంద్రాలకు పిల్లలను పంపడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదని ఆరోపణాలు లేకపోలేదు. ఒక గదిలో మూడు కేంద్రాల నిర్వహన గురించి అంగన్‌వాడీ సూపర్ వైజర్ శంకరమ్మను వివిరణ కోరగా తర్వలోనే విడివిడిగా నిర్వహించెందుకు ప్రయత్నలు చేస్తున్నమన్నారు. కేంద్రాలను నిర్వహించడానికి తగిన గదులను పరిశీలిస్తున్నమని, విద్యార్థులకు గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు.

తల్వార్‌తో విన్యాసాలు చేస్తున్న యువకుడి అరెస్ట్

సిరిసిల్ల క్రైం, జూలై 17: ద్విచక్రవాహనాలపై చక్కర్లు కొడుతూ తల్వార్, కత్తులతో విన్యాసాలు చేస్తున్న సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్యనగర్‌కు చెందిన తోటిచర్ల సాయివర్ధన్(22) అనే యువకుడిని బుధవారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించామని టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. విన్యాసాలకు సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాగ్రాంలో అప్‌లోడ్‌చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు సమాచారం అందడంతో వెంటనే అతనిపై ఆయుధాల చట్టం కింద కేసు నమోదుచేసి అరెస్ట్‌చేశామని సీఐ తెలిపారు. యువకుడి వద్ద తల్వార్, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే నూతన చట్టాల ప్రకారం కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

ఒప్పంద కార్మికుల నిరసన

వేములవాడ కల్చరల్ , జూలై 17: రాజన్న ఆలయంలోని పలు విభాగాల్లో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులు రాజన్న ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. జూన్ నెలకు సంబంధించిన వేతనం ఇంతవరకు తమకు చెల్లించలేదని 40 మంది కార్మికులు సుమారు అరగంటసేపు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. శానిటేషన్, గోశాల, ఇంజనీరింగ్ విభాగాల చెందిన కార్మికులు తమ వేతన చెల్లింపులో జాప్యం జరిగిందని నిరసన వ్యక్తం చేయగా విషయం తెలుసుకున్న ఈవో వినోద్ రెడ్డి సంబంధిత ఏజెన్సీలను మందలించినట్లు తెలిసింది. ఇకపై ప్రతినెల 10 తేదీ లోపు వేతనం వచ్చేలా చూస్తానని హామీ ఇవ్వడంతో కార్మికులు నిరసనను విరమింపచేసినట్లు ఈవో తెలిపారు.

ఊపందుకున్న వరినాట్లు

- గంగాధరలో 13.5 సెం.మీ వర్షపాతం నమోదు

- పత్తికి ప్రతికూలం.. వరికి అనుకూలం



లక్ష్మీదేవిపల్లిలో నాట్లు వేస్తున్న మహారాష్ట్ర కూలీలు

గంగాధర, జూలై 17: మండలంలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. కొన్ని రోజులుగా వర్షానికై ఎంతో ఆశతో ఎదురు చూసిన రైతన్నలకు రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి సంతోషం వ్యక్తం చేశారు. సాగునీటి కోసం తండ్లాడిన రైతులకు వర్షానికి పొలాల్లో నిలిచిన నీటిని వినియోగించుకున్నారు. నీరు భూమిలోకి ఇంకక ముందే గంగాధర, కురిక్యాల, లక్ష్మీదేవిపల్లి, నాగిరెడ్డిపూర్, ఉప్పరమల్యాలతో పాటు పలు గ్రామాల్లో రాత్రి నుంచి తెల్లారే వరకు మడులను ట్రాక్టర్లతో దున్నించారు. దీంతో పది రోజులుగా నాట్లకు వచ్చిన నారు వేయడానికి సిద్ధమవడంతో రైతులు కూలీలను వెదకే పనిలో పడ్డారు. మరో వైపు ఎడతెరిపిలేకుండా రెండు గంటల పాటు కురిసిన వర్షానికి పొలం గట్టన్నీ తెగిపోయాయి. గంగాధర మండలంలో 13.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. బావుల్లో అడుగునున్న నీరు వర్షంతో క్రమక్రమంగా పెరుగుతోం ది. మండలంలో కురిసిన వర్షం పత్తికి ప్రతికూలంగా మారింది. పత్తి రెండో దశ కలుపు తీయడానికి సిద్ధంగా ఉండి వర్షం లేక భూమి ఎండి పోవడంతో కలుపు తీయడానికి వీలుపడలేదు. పత్తిలో ఏపుగా పెరిగిన కలుపు మొక్కలు రైతులను కలవర పెట్టింది. ఇటీవల కురిసిన వర్షంతో చుట్టుపక్కల మండలాల నుంచి పత్తి కలుపుతీయడానికి కూలీలను రప్పిస్తున్నారు. వర్షం పత్తి రైతుకు ఎంతో ఉపయోగడిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల వరకు భూమిలో పదను ఉండనుండగా కూలీలు ఎప్పుడు దొరికితే అప్పుడు కలుపు తీయించి అడుగు మందుకు వేయడానికి రైతులు సిద్ధం చేసుకుంటున్నారు. ఇక వరి నాట్లు వేయడానికి మండలంలో పలు గ్రామాల్లో బీహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిన కూలీలు పనుల్లో పూర్తిగా బిజీగా ఉండి నాట్లు వేయడానికి రైతులకు తేదీలను ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలతో స్థానిక కూలీలకు పని అడపదడపా లభిస్తుండగా, వారి పద్ధతిలోనే ఇక్కడి కూలీలు ఎకరాకు గుత్తగా మాట్లాడుకుని నాట్లు వేస్తున్నారు. దీంతో రైతుకు నాట్లు వేయడాని గతంలో మాదిరిగా వరి పరచడానికి మగ కూలీ తప్పింది. పదిహేను రోజులుగా వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతన్నలకు మండలంలో కురిసిన భారీ వర్షంతో సంతోషం వ్యక్తం చేస్తూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.

అప్రమత్తతే శ్రీరామ రక్ష

● సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం
● పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
● దోమలు పెరగకుండా చూసుకోవాలి
● గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న అధికారులు



నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న సిబ్బంది

వెల్గటూర్, జూలై 17: దోమలు చిన్నవే కానీ వాటి వలన వచ్చే జబ్బులు మాత్రం పెద్దవే. వర్షాకాలం ప్రారంభం అయిందంటే దోమలు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయి. తద్వారా వ్యాధులు కూడా అంతే మొత్తంలో వ్యాప్తి చెందుతాయి. ప్రస్తుతం వాతావరణంలో మార్పుల వలన దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలతో ఆసుపత్రులకు చేరుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. వానా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు డెంగీ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులకు ఆదిలోనే అడ్డుకట్ట వేయకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదు. సీజనల్ వ్యాధులకు కారకమైన దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా ఎవరికి వారే ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చు. ముఖ్యంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిలువ ఉండకుండా చూడడం, మురుగు నీరు రాకుండా చూసుకోవడం అత్యంత ఆవశ్యకం. దోమకాటుతో డెంగీ, టైఫాయిడ్, మలేరియా, చికెన్ గున్యా, జికా వైరస్, మెదడు వాపు, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. సీజనల్ వ్యాధులపై గ్రామాలలో వైద్య శాఖ ఆధ్వర్యంలో అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, వెల్గటూర్, వైద్య శాఖ అధికారులు గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

● డెంగీతో పొంచి ఉన్న ప్రమాదం..

సీజనల్ వ్యాధుల్లో ప్రమాదకరమైనది డెంగీ. ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటు వలన డెంగీ వ్యాధి వస్తుంది. డెంగీ వ్యాధి ప్లెవీ అనే సూక్ష్మజీవి ద్వారా వ్యాపిస్తుంది. డెంగీకి కారణమైన దోమ నల్లగా ఉండి మచ్చలు ఉంటాయి. ఇది పగటి పూట మాత్రమే కుడుతుంది. ఈ దోమ కుట్టిన నాలుగు నుండి పది రోజుల తర్వాత వ్యాధి లక్షణాలు బయట పడతాయి. ఈ దోమ కుట్టడం వలన రక్త కణాల సంఖ్య పడిపోయి ఒక్కోసారి మరణం వరకు దారి తీస్తుంది. ముందు జాగ్రత్త అవసరమని ఎవరికి వారు స్వంత వైద్యం చేసుకోవద్దని వైద్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. మూతలు లేని నీటి ట్యాంకులు, రోడ్లపై నిలిచే మురుగు నీరు, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ఇనుప డబ్బాలు, పగిలిన కుండీలు, కూలర్లలో నిలువ ఉండే నీటిలో డెంగీ కారక దోమలు పెరుగుతాయి. ఒక్కో డెంగీ దోమ మూడు సార్లు గుడ్లు పెడుతుంది. ఒక్కో సారి 300 చొప్పున మొత్తం 900 గుడ్లు పెడుతుంది. దాదాపు ఆరు నెలల వరకు గుడ్లు ఉంటాయి. ఒక్క సారి నీరు తగలగానే లార్వా ఉత్పత్తి జరిగి డెంగీ దోమగా రూపాంతరం చెందుతుంది. ఈ దోమలు పూర్తి స్థాయిలో వ్యాపించకుండా ఉండాలంటే నీరు నిలువ ఉండకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

● ఉమ్మడి మండలంలో డెంగీ కేసులు..

ఉమ్మడి వెల్గటూర్ మండలంలో ఇప్పటి వరకు మూడు డెంగీ కేసులు నమోదు అయినట్లు వైద్యశాఖ అధికారులు తెలిపారు. ఎండపల్లిలో ఇద్దరికి, పాతగూడూర్‌లో ఒక్కరికి డెంగీ జ్వరం సోకినట్లు అధికారికంగా ప్రకటించినప్పటికీ అనధికారికంగా ఈ సంఖ్య ఎక్కువగానే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రైవేట్ ఆసుపత్రుల్లో జ్వరంతో చేరుతున్న వారి సంఖ్య ఈ మధ్య కాలంలో అధికంగా ఉంటోంది. గ్రామాలలో ఆర్ఎంపీ, పీఎంపీల వద్ద కూడా జ్వర బాధితుల సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. కాగా డెంగీ పాజిటివ్ వచ్చిన వారి ఇళ్లను జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, ఏఎంవో సత్యనారాయణ, మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్‌లు పరిశీలించి పైరిత్రిమ్‌ను స్ప్రే చేయించారు.



అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్

● అప్రమత్తత అవసరం


- జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్



వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తత చాలా అవసరం. ప్రతీ ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చుట్టు పక్కల నీరు నిల్వ ఉండకుండా చూడాలి. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూడడం ద్వారా సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చు.

మతిస్థిమితం లేని యువతిపై దాడి

- స్తంభానికి కట్టేసి కొట్టిన దుకాణాల యజమానులు



శిరీషను విద్యుత్ స్తంభానికి కట్టేసిన దుకాణాల యజమానులు

సిరిసిల్ల టౌన్, జూలై 17: మానవత్వం మరిచారు.. మతిస్థిమితం లేని యువతి అని తెలిసి కూడా చాక్లెట్లు దొంగతనం చేసిందని కట్టేసి కొట్టారు. దెబ్బలకు తాళలేక బిక్కచిక్కిన ఆ యువతి అల్లాడినా వారి మనస్సు మాత్రం కరగలేదు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం చోటు చేసుకున్న సంఘటన అక్కడున్న వారిని కలిచివేసింది. స్థానికుల వివరాల ప్రకారం... రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేటకు చెందిన జగిత్యాల శిరిషా పుట్టుకతోనే మతిస్థిమితం సరిగా ఉండేది కాదు. కొన్ని నెలలు క్రితం తల్లిదండ్రులు హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చేర్పించగా కొంచెం ఆరోగ్యం కుదటపడడంతో తిరిగి సిరిసిల్లకు తీసుకొచ్చారు.. బుధవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సర్దార్‌నగర్ చౌరస్తా వద్ద ఉన్న ఓ పాన్‌షాప్‌లోని డబ్బాలో ఉన్న చాక్లెట్లు తీస్తుండగా షాప్ యజమాని పట్టుకున్నాడు. దీంతో యువతి తప్పించుకోవడానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న కూరగాయాలు అమ్మే ఓ మహిళ, చికెన్ సెంటర్ యజమాని, మరో వ్యక్తి పట్టుకున్నారు. రాళ్లతో దాడి చేస్తుందని అక్కడే ఉన్న విద్యుత్ స్తంభానికి కట్టేసి విచక్షణ రహితంగా కొట్టారు. ఆ దెబ్బలకు తాళలేక యువతి అల్లాడింది. అక్కడ ఉన్న జనం పోగయ్యారు. యువతి గురించి తెలిసినవారు ఆమెకు మతిస్థిమితం లేదు వదిలేయాలని చెప్పారు. అయినా మతిస్థిమితం లేని యువతిపై దాడి చేయడాన్ని చూసిన ఓ వ్యక్తి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో సంఘటన స్థలా నికి చేరుకున్న పోలీసులు యువతిని విడిపించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు.

శ్రీవైష్ణవ సంఘం రజతోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



కోతిరాంపూర్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న శ్రీవైష్ణవసంఘం ప్రతినిధులు

కరీంనగర్ కల్చరల్, జూలై 17: హైదరాబాద్‌లో ఈ నెల 21న నిర్వహించే శ్రీవైష్ణవ సేవా సంఘం రాష్ట్ర శాఖ రజతోత్సవాల పోస్టర్‌ను నగరంలో పలు చోట్ల బుధవారం జిల్లా శ్రీవైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆయా ఆలయాల్లో బ్యానర్‌లను కట్టి, స్టిక్కర్లను అంటించి ప్రచారం చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా బాధ్యులు పిలుపునిచ్చారు. 21న ఉదయం 10.30 గంటల నుంచి ఉత్సవాలు హైదరాబాద్ మన్నెగూడ, జీఎంఆర్ సార్థ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతాయని పేర్కొన్నారు. 21న ఉదయం 6 గంటలకు జిల్లా శాఖ భవనం నుంచి ఉచితంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని, ప్రతీ శ్రీవైష్ణవ బాంధవుడు కుటుంబంతో సహా హాజరు కావాలని కోరారు. శ్రీవైష్ణవ సేవా సంఘం జిల్లా శాఖ భవనం, సప్తగిరికాలనీ కోదండ రామాలయం, కోతిరాంపూర్ పంచముఖ హనుమత్ పీఠం, వేదభవనంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పీచర కృష్ణమాచార్యులు, గోవర్ధనగిరి శశికిరణ్ ఆచార్యులతో పాటు మాడభూషణి శ్రీనివాసాచార్యులు, వానమామలై శ్రీనివాసా చార్యులు, కెఎస్ అనంతాచార్యులు, నమిలకొండ అనిల్‌కుమార్, కలకుంట్ల వేదాంతాచార్యులు, సముద్రాల వేణుగోపాలాచార్యులు, నమిలకొండ రాజగోపాలాచార్యులు, సముద్రాల అనంత రామాచార్యులు, తిర్వరంగం సంపత్కుమారాచార్యులు, డెబ్బట శ్రీధరాచార్యులు, రాజారాంమోహన్, వేదభవనం విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 1,896 మందికి రుణమాఫీ

కరీంనగర్ రూరల్, జూలై17: కరీంనగర్ రూరల్ మండలంలో 1,896 మంది రైతులకు రుణమాఫీ జరగనుంది. ఈ మేరకు జాబితాను అధికారులు సిద్ధం చేశారు. లక్షలోపు రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం నిధులను విడుదల చేయనుండగా రైతుల ఖాతాలో జమకానున్నాయి. ఈమేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. కరీంనగర్ మండలంలో 17 గ్రామాలు ఉండగా మొత్తం 1,896 మందికి రుణమాఫీ కానుంది. చామనపల్లి క్లస్టర్‌లో 625 మందికి, దుర్శేడ్ క్లస్టర్ 540మందికి, మొగ్దుంపూర్ క్లస్టర్‌లో 471 మంది, నగునూర్ క్లస్టర్‌లో 262 మంది రైతులకు రుణమాఫీ కానుందని మండల వ్యవసాయాధికారి బి.సత్యం తెలిపారు. గురువారం రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయని తెలిపారు. దీంతో మండలంలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సిక్కింలో ప్రభుత్వ డ్రైవర్ల రజతోత్సవం

-హాజరైన రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల సంఘం నాయకులు



సిక్కిం సీఎంను సన్మానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల సంఘం నాయకులు

సుభాష్‌నగర్, జూలై 17: సిక్కిం ప్రభుత్వ డ్రైవర్ల రజతోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ మంజిత్‌సింగ్ హాజరయ్యారు. సిక్కిం ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఆహ్వానం మేరకు ఆయన అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. ఈ వేడుకల్లో సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ గోలే హాజరై డ్రైవర్లను సన్మానించారని తెలిపారు. తమతో కలిసి ముఖ్యమంత్రి భోజనం చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ పంతులు శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి సయ్యద్ హసంహుసేని, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ పద్మారావు, రాష్ట్ర కార్యదర్శులు కే నర్సింగరావు, హలీం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం రామచంద్రం పాల్గొన్నట్లు తెలిపారు.

రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్

హుజూరాబాద్, జూలై 17: అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గురువారం హుజూరాబాద్ నియోజకవ ర్గంలోని రైతు వేదికల వద్ద రైతులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారని పేర్కొన్నారు. రైతు వేదికలను అధికారులు సిద్ధం చేయాలని సూచించారు. రైతు సంబరాలను కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

రైతులకు వెన్నుదన్నుగా కాంగ్రెస్ ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న దొంత రమేష్

హుజూరాబాద్, జూలై 17: రైతులకు వెన్నుదన్నుగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ అన్నారు. బుధవారం హుజూరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం రూ. 2లక్షల రుణమాఫీ గురువారం కానుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చారన్నారు. సమావేశంలో బత్తిని రవీందర్‌గౌడ్, దుబాసి బాబు, జంగ అనిల్, సందమల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ సంబరాలను విజయవంతం చేయండి

హుజూరాబాద్, జూలై 17: హుజూరాబాద్ నియోజకవర్గంలోని రైతువేదికల వద్ద గురువారం జరిగే రుణమాఫీ సంబరాలను రైతులు విజయవంతం చేయాలని ఏడీఏ సునీత బుధవారం తెలిపారు. హుజూరాబాద్ మండలంలోని కేసీ క్యాంపు, వీణవంక మండలంలోని చల్లూరు, ఇల్లందకుంట మండలంలో, జమ్మికుంట మండలం తనుగుల, సైదాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికల వద్ద సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారన్నారు. కార్యక్రమాన్ని రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

చొప్పదండి, జూలై 17: మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన పులి అంజయ్య గల్ఫ్‌లో మరణించగా అంత్యక్రియల కోసం ఆయన కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మేడిపల్లి రూపాదేవి ఫౌండేషన్ తరపున నగదును ఎమ్మెల్యే పంపించగా కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబసభ్యులకు బుధవారం అందజేశారు. కాగా అంజయ్య మృతదేహాన్ని స్వగ్రామానికి పంపించేందుకు కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.

వైభవంగా తొలి ఏకాదశి వేడుకలు



పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

కరీంనగర్ కల్చరల్, జూలై17: కరీంనగర్ తిరుమలనగర్ మయూరగిరి పీఠంలో (శ్రీనిలయం) బుధవారం తొలి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. మయూరగిరి పీఠాధిపతి, జ్యోతిష వాస్తు ఆగమశాస్త్ర పండితుడు నమిలకొండ రమణాచార్యస్వామి నేతృత్వంలో ఫలరస పంచామృ తాభిషేకాలు, లక్ష్మీనారాయణ హోమం, సాము హిక విష్ణుసహస్రనామ, హనుమాన్‌చాలీసా పారా యణం జరిగాయి. స్వామి కృపతో అందరూ ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని లోకమంతా సుభి క్షంగా ఉండాలని రమణాచార్యస్వామి పేర్కొ న్నారు. కార్యక్రమంలో శ్రీరామ సేవా తరంగిణి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

● హుజూరాబాద్: హుజూరాబాద్ పట్టణంలో తొలి ఏకాదశి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని దేవాలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఆలయాలన్ని కిటకిటలాడాయి. ఇళ్లలో పిండి వంటలు చేసుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఆరగించారు.

● ఇల్లందకుంట: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో తొలి ఏకాదశి వేడుకలు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవతామూర్తులకు అర్చకులు అభిషేకం, అర్చన, పుష్పాలంకరణ తదితర పూజలు నిర్వహించారు.

● మానకొండూర్: మండలంలోని వివిధ గ్రామా లలో తొలి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఆయా గ్రామాల లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భ క్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కుబ డులు సమర్పించారు.

● చొప్పదండి: మండలంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. చొప్పదండిలోని ప్రాచీనమైన శ్రీశివకేశవ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు వేకువజాము నుంచే శివకేశవులకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

● చిగురుమామిడి: మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం తొలి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లోని దేవాల యాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. అన్ని వర్గాల ప్రజలు దుర్గమ్మ దేవికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు.

● రామడుగు: మండల వ్యాప్తంగా తొలి ఏకాదశి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వర్షాకాలం ఆరంభంలో ప్రారంభమై మొదటి పండుగ కావడంతో ప్రజలు సంతోషంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా పిండి వంటలు తయారు చేసుకొని ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో గడిపారు. గ్రామాల్లో కొత్త అల్లుళ్లు, కోడళ్లు, బంధువుల సందడి నెలకొంది. దేవాలయాల్లో ఉదయం భక్తుల సందడి కొనసాగింది. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

శాకాంబరి ఉత్సవాలు



గోరుచిక్కుడు మాల అలంకరణలో దుర్గభవాని

కరీంనగర్ రూరల్, జూలై16:కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి, వేద పండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడ శాకాంబరీ ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారిని గోరుచిక్కుడు కాయల మాలలతో అలంకరించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి విశేష హతులు, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మణ్, ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఏకలవ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలి



ఏకలవ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

గణేశ్‌నగర్, జూలై17: ఏకలవ్య జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలం గాణ ఎరుకల ప్రజాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి అన్నారు. ఏక లవ్య జయంతిని పురస్క రించుకొని తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ చౌక్‌లో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయా లన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర నాయకులు బిజిలి సమ్మయ్య, ఉండాడి సాగర్, ఉండాడి వెంకటేష్, బిజిలి రమేష్, మొగిలి వెంకటేష్, కూతాడి కుమారస్వామి, కెమసారం స్వామి, కెమసారం తిరుపతి, జిల్లా నాయకులు రేవెల్లి సతీష్, రెవెల్లి శ్రీకాంత్, అంగిడి రవి, బిజిలి నాగరాజు, గిరిజనసంఘ నాయకులు శ్రీకాంత్, రాజు, రవి పాల్గొన్నారు.

● సుభాష్‌నగర్: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్‌పీఐ), తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘ్ ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతిని నిర్వహించారు. బుధవారం వావిలాలపల్లిలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ పాల్గొని ఏకలవ్య చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరుకల కుల స్తులు రాజకీయ, ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనకబడిపోయారని అన్నారు. కార్యక్ర మంలో పెండ్యాల అంజయ్య, కుతాడి శ్రీని వాస్, మొగిలి సతీష్, కనకం రామకృష్ణ, రాహుల్, మహేశ్, కిషన్‌రావు, బాపురెడ్డి పాల్గొన్నారు.

‘స్మార్ట్‌సిటీ పనుల్లో అవినీతిపై విచారణ చేపట్టాలి’



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్ అర్బన్, జూలై 17: కరీంనగర్ స్మార్ట్‌సిటీ పనుల్లో మేయర్ సునీల్‌రావుపై, అధికారుల అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ తెలిపారు. ఆయన బుధవారం ఒక ప్రైవేట్ హోటల్‌లో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిసాన్ నగర్‌లోని వ్యవసాయ మార్కెట్‌లో ఇంటిగ్రెటెడ్ మార్కెట్‌లో షెడ్, గద్దెలను తొలగించే పనులకు అదనంగా రాక్ కటింగ్ పేరుతో 80 లక్షలు బిల్లు రికార్డు చేసుకుని తీసుకున్నారని ఆరోపించారు. గాంధీ రోడ్ కూడలిలో మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటు పనుల్లో భాగంగా 45 అడుగుల బోర్ కేసింగ్ వేసి 150 అడుగుల కేసింగ్ పైపునకు, ఇతర మొత్తం 90 లక్షలు బిల్లు రికార్డు చేసుకున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ జరిగి 81 వేల రూపాయల రికవరీకి ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన మాజీ మేయర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ పోలీసు రాణాలో ఫిర్యాదు చేశాడని, ఆ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదులు చేశారని తెలిపారు. స్మార్ట్ సిటీ నిధుల పనులతో మేయర్ విదేశాల్లో ఆస్తులను కూడబెట్టుకున్నాడని ఆరోపించారు. స్మార్ట్‌సిటీ కాంట్రాక్టర్ 7 కోట్ల విలువైన బంగ్లాను నిర్మించి ఇచ్చింది నిజం కాదా అని అన్నారు. ఇప్పుడు కొత్తగా బండి సంజయ్ జపం చేస్తున్న మేయర్ సునీల్‌రావు అమ్మ వారి గుడి దగ్గర స్మార్ట్‌సిటీ పనుల్లో అవినీతి జరగలేదని ప్రమాణం చేయాలన్నారు. సమా వేశంలో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు ఆకుల‌ప్రకాష్, గంట శ్రీనివాస్, వైద్యుల అంజన్‌కుమార్, నరసయ్య కాశెట్టి శ్రీనివాస్, పడిశెట్టి భూమయ్య పాల్గొన్నారు.

వెల్లివిరిసిన మతసామరస్యం

- భక్తిశ్రద్ధలతో మొహర్రం

- మొక్కులు చెల్లించుకున్న భక్తులు





ధర్మరాజుపల్లిలో పాల్గొన్న భక్తులు, నర్సింగాపూర్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న భక్తులు

హుజూరాబాద్‌రూరల్, జూలై 17: డివిజన్ వ్యాప్తంగా మతసామరస్యం వెల్లివిరిసింది. త్యాగానికి ప్రతీక అయిన మొహర్రంను మతాలకు అతీతంగా భక్తులు బుధవారం జరుపుకున్నారు. హుజూరాబాద్ మండలంలోని ధర్మరాజుపల్లి గ్రామంలో హిందూ, ముస్లింలు భక్తిశ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. పీర్లను గ్రామ వీధుల్లో ఊరేగించారు. ప్రజలు పీర్లకు ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు.

● సైదాపూర్: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ముస్లింలు మొహర్రంను నిర్వహించారు. ఈ సందర్భంగా పీరీలను ఎత్తుకొని డప్పుచప్పుల్ల మధ్య అసోయ్ దూల హారతి...కాళ్ల గజ్జెల గమ్మతి అని ఆడుతు పాడుతు ఊరేగింపుగా వెళ్లారు. కుల మతాలకు అతీతంగా పీరీకు కుడుకలు, దస్తీలు సమర్పించారు. పీరీల ఊరేగింపులో ముస్లింలు, హిందూవులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

● వీణవంక: మండలంలోని కనపర్తి, నర్సింగాపూర్, బేతిగల్, మాల్లారెడ్డిపల్లి, కొండపాక, హిమ్మత్‌నగర్, మామిడాలపల్లి, ఘన్ముక్ల గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సింగాపూర్ గ్రామంలో దాదాజీ దర్గ వద్ద ముస్లింలు బెల్లం పానకంతో చేసిన షరబత్ మటికలతో ప్రత్యేక మొక్కులు చెల్లించారు. తొమ్మిది రోజులు పాటు మసీద్‌లలో ప్రత్యేక పూజలు నిర్వహించి పదో రోజు మొహర్రం సందర్భంగా గ్రామాల్లోని వీధుల్లో పీరీలను ఊరేగింపుగా ఇంటింటికీ తిరుగుగా భక్తులు తమ మొక్కులు చెల్లించారు. గ్రామాల్లో హిందువు లు, ముస్లింలు ఐకమత్యంగా మొహర్రం వేడుకలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు రజాక్, హజుమియా, అమర్, రోషన్‌అలీ, బందె అలీ, సర్వర్, షాహేద్ పాషాఇమ్రాన్, చాన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

● శంకరపట్నం: మండలంలోని మొలంగూర్, కన్నాపూర్, కేశవపట్నం, రాజాపూర్, కరీంపేట, కొత్తగట్టుతో పాటు పలు గ్రామాల్లో ముస్లింలు మొహర్రం వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీర్లను ఊరేగింపు చేశారు. కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.

● ఇల్లందకుంట: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ముస్లింలు మొహర్రంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లను డప్పుచప్పుళ్ల కోలాహలం మధ్యన ఊరేగింపు చేశారు. మొహర్రం ముగింపును ఆయా గ్రామాల ప్రజలు తిలకించారు.

● రామడుగు: మతాలకతీతంగా నిర్వహించే మొహర్రం వేడుకలు బుధవారం మండల వ్యాప్తం గా గనంగా జరిగాయి. మండలంలోని గుండి, రామడుగు తదితర గ్రామాల్లో పీరీలను ఏర్పాటు చేయగా ఆయా గ్రామాల్లో సందడి నెలకొంది. గుండి గ్రామంలో నిర్వహించిన వేడుకలు కన్నుల పండుగా జరిగాయి. పీరీలను రాత్రి వేళలో డప్పుచప్పుళ్ల మధ్య యువకుల నృత్యాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. గ్రామంలోని పీరీలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ గుండి మనస ప్రవీన్, మండల శాఖాధ్యక్షులు గంట్ల జీతేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మర్కొండ కిష్టారెడ్డిలు మొక్కులు చెల్లించుకున్నారు.



రామడుగులో పీరీల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

కారంచేడు అమరవీరులకు నివాళి

హుజూరాబాద్, జూలై 17: ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో కారంచేడు అమరవీరులకు హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూస్వామ్య వర్గాల వారు మాదిగపల్లె పైన జరిగిన అమానుష సంఘటనకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రామచంద్రం, వెంకట్రాజం, సదానందం, రత్నం, శేఖర్, రాజేశ్వర్, సమ్మయ్య, సురేందర్, రాజలింగం, భాస్కర్, అమరేందర్‌గౌడ్, సతీష్, ప్రభాకర్, రవీందర్, అయిలయ్య, మొగిలి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ జాబితా విడుదల

చిగురుమామిడి, జూలై 17: మండలంలోని రుణమాఫీకి అర్హులైన రైతుల జాబితాను ప్రభు త్వం విడుదల చేసింది. మండలంలో చిన్నము ల్కనూర్, బొమ్మనపల్లి, సుందరగిరి, ఇందుర్తి, నవాబుపేట, చిగురుమామిడి ఆరు క్లస్టర్ గ్రామాలు ఉన్నాయి. వీటి పరిధిలోని 17 గ్రామా లకు సంబంధించిన 2,557 మంది రైతులకు గాను మొదటి జాబితాలో లక్ష రూపాయలలోపు ఉన్న పంట రుణాలను మాఫీ చేయడానికి ప్రభుత్వం జాబితా విడుదల చేసినట్లు మండల వ్యవసాయాదికారి రంజిత్‌రెడ్డి బుధవారం తెలిపారు. రైతులకు ఎలాంటి సందేహాలు, అనూ మానాలు ఉన్నా తమ శాఖ సిబ్బందిని గాని, తనను ప్రత్యేకంగా కలిసి రైతులు వారివారి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని అన్నారు. అర్హులైన రైతులందరికీ తప్పకుండా రుణమాఫీ వస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని అన్నారు. మండలంలోని ఆరు క్లస్టర్ గ్రామాల పరిధిలోని గ్రామాల రైతులు వారి రైతు వేదికల్లో వ్యవసాయా విస్తీర్ణ అధికారులను కలవాలని సూచించారు.

పోచమ్మ బోనాల కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మేయర్ సునీల్‌రావు

కరీంనగర్ కల్చరల్, జూలై 17: కరీంనగర్‌లోని భగత్‌నగర్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21న నిర్వహించే పోచమ్మతల్లి బోనాల జాతరకు రావాల్సిందిగా మేయర్ సునీల్‌రావును ఆయన క్యాంపు కార్యాలయంలో జాతర కమిటీ బాధ్యులు కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోచమ్మ బోనాలకు సంబంధించిన కరపత్రాలను మేయర్ సునీల్‌రావు, జాతర కమిటీ బాధ్యులు ఆవిష్కరించారు.

ఓపెన్ జిమ్‌కు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్

భగత్‌నగర్, జూలై17: కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో ఎస్‌జీఎఫ్ నిధులతో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్‌కు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి సారించి వ్యాయామం చేయాలని సూచించారు. ఈకార్యక్ర మంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల స్వామిగౌడ్, సీనియర్ నాయకులు కోడూరి శ్రీనివాస్ గౌడ్, బద్దిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని గణేష్, అర మల్లేషం, మనోహర్, చంద్రయ్య, కనకయ్య, శంకర్, రవి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

మానకొండూర్, జూలై 17: మానకొండూర్ గ్రామానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించాలని ఎమ్మె ల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు గ్రామస్థులు బుధవారం వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో పారిశుధ్యం కుం టుపడటమే కాకుండా కొన్ని వీధుల్లో లైట్లు పగలురాత్రి అనే తేడా లేకుండా వెలుగుతూ, మరికొని వీధులు అంధ కారంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. రెగ్యులర్ కార్యద ర్శి సస్పెండ్ అయినప్పటి నుంచి నలుగురు కార్యదర్శులు మారడంతో గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతు న్నారన్నారు. చిన్న వర్షానికి వీధుల్లో నీరు నిలిచి దోమల వ్యాప్తి ఎక్కువైందన్నారు. తక్షణమే రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో డీ సీసీ అధికార ప్రతినిధి కొత్తకొండ శంకర్, మండల యూ త్ అధ్యక్షుడు కోండ్ర సురేష్, మాజీ వార్డు సభ్యులు మదు పు ప్రేమ్‌కుమార్, తాల్లపల్లి నరేష్ ఉన్నారు.

ఘనంగా బీరన్న బోనాలు



బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

హుజూరాబాద్, జూలై 17: హుజూరాబాద్ పట్టణంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బీరన్న బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవులు గొల్లవాడ నుంచి సిర్సపల్లి క్రాస్ రోడ్‌లోని బీరన్న దేవాల యం వరకు పెద్దఎత్తున బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పుచప్పుళ్లతో వెళ్లి సమర్పించారు. కార్యక్రమంలో రాజ్‌కు మార్, కుమారస్వామి, రాజకొంరయ్య, సదానందం, సమ్మ య్య, సారయ్య, ఓదెలు, మహిళలు పాల్గొన్నారు.

గీత కార్మికుల కుటుంబాన్ని ఆదుకోవాలి



మడిపల్లిలో మాట్లాడుతున్న గీత కార్మికులు

జమ్మికుంట రూరల్, జూలై 17: జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన మాచర్ల నగేష్‌గౌడ్ సోమవారం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సర్వా యి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షు డు గండి రంజిత్ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సంవత్సర కాలంగా తాటి చెట్టు నుంచి పడి మరణించిన గీత కార్మికుల కుటుం బాలకు ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా అందలేదని నిధులు మంజూరు చేసి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గౌడ సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కాట మయ్య కిట్లను రాష్ట్ర వ్యాప్తంగా గీత కార్మికులకు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘం నాయకులు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మడేలేశ్వరస్వామికి పూజలు

గంగాధర, జూలై 17: మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో రజకుల ఆరాధ్య దైవం మడేశ్వరస్వాకి బుధవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వాగుపక్క న ఆలయంలో నైవేద్యం సమర్పించి ఈసారి వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సంతోషంగా ఉండాలని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.